


# ఉచితము

**యేసయ్య కృప గల నామమునకు మహిమ కలుగును గాక!**

1. **ఉచితముగా పొందితిరి ఉచితముగా ఇయ్యుడి: మత్తయి10:8 :** రోగులను స్వస్థపరచుడి, చనిపోయినవారిని లేపుడి, కుష్ఠరోగులను శుద్ధులనుగా చేయుడి, దయ్యములను వెళ్లగొట్టుడి. **ఉచితముగా పొందితిరి ఉచితముగా ఇయ్యుడి.**

**ప్రపంచ క్రైస్తవంలో ఈ రోజు కనుమరుగైపోతున్న ఒకే ఒక పదం ఉచితం. అంతా అమ్మకమే అయిపోతోంది. దేవుడు ఉచితంగా పొందితిరి. ఉచితంగా ఇయ్యుడి(మత్తయి10:8). అంటుంటే దానికి లింకులు పెడుతున్నారు. క్యాసెట్ కొంటె ఇది ఉచితం అంటున్నారు. C.D రేటు రెండంతలు వసూలు చేస్తున్నారు.**

2. **కృపామహిమ ఉచితం: ఎఫెస్సి 1-4:** ఎట్లనగా తన ప్రియుని యందు **తాను ఉచితముగా మనకనుగ్రహించిన తన కృపామహిమకుకీర్తి కలుగునట్లు,**

3. **రక్షణ ఉచితం: రోమా 10:10** ఏలయనగా నీతి కలుగునట్లు మనుష్యుడు హృదయములో విశ్వసించును, **రక్షణ కలుగునట్లు నోటితో ఒప్పుకొనుము.**

   **లూకా 19:10 నశించిన దానిని వెదకి రక్షించుటకు మనుష్య కుమారుడు వచ్చెనని అతనితో చెప్పెను.**

   **1 కొరింథీ 10:33** ఈలాగు నేను కూడా స్వప్రయోజనమును కోరక, **అనేకులు రక్షింపబడవలెనని వారి ప్రయోజనమును కోరుచు,** అన్ని విషయములలో అందరిని సంతోష పెట్టుచున్నాను.

   **అ. కా : 16:30** వారిని వెలుపలికి తీసికొనివచ్చి అయ్యలారా, **రక్షణపొందుటకు నేనేమి చేయవలెనననెను.**

   **యెషయా 55:1** దప్పిగొనినవారలారా, నీళ్లయొద్దకు రండి రూకలులేనివారలారా, మీరు వచ్చి కొని భోజనము చేయుడి. రండి, రూకలు లేకపోయినను **ఏమియు నియ్యకయే ద్రాక్షారసమును పాలను కొనుడి.**

4. **పరిశుద్ధాత్మ ఉచితం: అ. కా 8-17 -24** అప్పుడు పేతురును యోహానును **వారిమీద చేతులుంచగా వారు పరిశుద్ధాత్మను పొందిరి.**

   **అపొస్తలులు చేతులుంచుటవలన పరిశుద్ధాత్మ అనుగ్రహింపబడెనని సీమోను చూచి వారి యెదుట ద్రవ్యము పెట్టినేనెవనిమీద చేతులుంచుదునో వాడు పరిశుద్ధాత్మను పొందునట్లు ఈ అధికారము నాకియ్యుడని అడిగెను.**




అందుకు పేతురునీవు ద్రవ్యమిచ్చి దేవుని వరము సంపాదించుకొందునని తలంచుకొనినందున నీ వెండి నీతోకూడ నశించునుగాక. నీ హృదయము దేవునియెదుట సరియైనది కాదు గనుక యీ కార్యమందు నీకు పాలుపంపులు లేవు. కాబట్టి యీ నీ చెడుతనము మానుకొని మారు మనస్సునొంది ప్రభువును వేడుకొనుము; ఒకవేళ నీ హృదయాలోచన క్షమింపబడవచ్చును; నీవు ఘోర దుష్టత్వములోను దుర్నీతి బంధకములోను ఉన్నట్టు నాకు కనబడుచున్నదని చెప్పెను. అందుకు సీమోనుమీరు చెప్పినవాటిలో ఏదియు నా మీదికి రాకుండ మీరే నాకొరకు ప్రభువును వేడుకొనుడని చెప్పెను.

ప్రార్థించాలంటే Scheme మీ సంస్థ కోసం అయితే ORGANIZATION scheme . కుటుంబం కోసం అయితే ఫ్యామిలీ scheme . పిల్లల కోసం అయితే young partners seheme. తప్పితే ఆ క్లబ్ ఈ క్లబ్. విశ్వాసులు కూడా ఇలాంటి scheme లో members అని చెప్పుకునేందుకు తహ తహలాడుతున్నారు. వాటిని కొంత మంది cash చేసుకుంటున్నారు. Brother తో టిఫిన్ చేస్తే ఇంత. photo తీసుకుంటే ఇంత అని సంత వ్యాపారాలు చేసేశారు. ఆలోచించండి. ప్రార్థించండి ఏది correct అని. కానుకలు ఇస్తే స్వస్థత జరుగుతుందా? sponsor చేస్తే స్వస్థత జరుగుతుందా? ఏం మాటలండీ ఇవి !

5. **సువార్తను ఉచితంగా ప్రకటించుటయే నా జీతము:1 కొరింథీ 9:18** అట్లయితే నాకు జీతమేమి? నేను సువార్తను ప్రకటించునప్పుడు సువార్తయందు నాకున్న అధికారమును పూర్ణముగా వినియోగ పరచుకొనకుండ **సువార్తను ఉచితముగా ప్రకటించుటయే నా జీతము**

   **2 కొరింథీయులకు: 11-7: మిమ్మును హెచ్చింపవలెనని మీకు దేవుని సువార్తను ఉచితముగా ప్రకటించుచు నన్ను నేనే తగ్గించుకొనినందున పాపము చేసితినా?**

6. **ఉచితముగా నీతిమంతులుగా తీర్చబడుట: రోమా 3:24 : కాబట్టి నమ్మువారు ఆయన కృపచేతనే, క్రీస్తుయేసునందలి విమోచనము ద్వారా ఉచితముగా నీతిమంతులని తీర్చబడుచున్నారు.**

7. **జీవజలము ఉచితము: ప్రకటన 22-17- ఆత్మయు పెండ్లి కుమార్తెయు రమ్ము అని చెప్పు చున్నారు; వినువాడును రమ్ము అని చెప్పవలెను; దప్పి గొనిన వానిని రానిమ్ము; ఇచ్ఛయించువానిని జీవజలమును ఉచితముగా పుచ్చుకొననిమ్ము.**




ప్రకటన 21-6 మరియు ఆయన నాతో ఇట్లనెనుసమాప్తమైనవి; నేనే అల్ఫాయు ఓమెగయు, అనగా ఆదియు అంతమునై యున్నవాడను; దప్పిగొను వానికి జీవజలముల బుగ్గలోని జలమును నేను ఉచితముగా అనుగ్రహింతును.

8. ఎవనియొద్దను ఉచితముగా ఆహారము పుచ్చుకొనలేదు: 2 థెస్సలొనీకయులకు : 3-8 : ఎవనియొద్దను ఉచితముగా ఆహారము పుచ్చుకొనలేదు; మేము మీలో ఎవనికిని భారముగా ఉండకూడదని ప్రయాసముతోను కష్టముతోను రాత్రింబగళ్లు పనిచేయుచు జీవనము చేసితిమి.

## ఉచితంగా అన్యుల వద్ద ఏమి తీసుకోకూడదు:

1. సమాధి స్థలము ఉచితముగా తీసుకోకూడదు :

ఆది 23:8-9 : మృతిబొందిన నా భార్యను నా యెదుట ఉండకుండ నేను పాతి పెట్టుట మీకిష్టమైతే నా మాట వినుడి. సోహరు కుమారుడైన ఎఫ్రోను తన పొలము చివరను తనకు కలిగియున్న మక్పేలా గుహను నాకిచ్చునట్లు నా పక్షముగా అతనితో మనవిచేయుడి. మీ మధ్యను శ్మశాన భూమిగా నుండుటకు నిండు వెలకు అతడు దానిని నాకు స్వాస్థ్యముగా ఇయ్యవలెనని వారితో చెప్పెను.

2. దహనబలి స్థలము ఉచితముగా తీసుకోకూడదు :

1దిన : 21-24 : రాజైన దావీదు అట్లు కాదు, నేను నీ సొత్తును ఊరక తీసికొని యెహోవాకు దహనబలులను అర్పించను, న్యాయమైన క్రయధనమిచ్చి దాని తీసికొందునని ఒర్నానుతో చెప్పి

3. మందిరములో అమ్ముటకు తెచ్చిన దానిని కొనకూడదు: నెహెమ్యా: 10-31 దేశపు జనులు విశ్రాంతిదినమందు అమ్మకపు వస్తువులనే గాని భోజన పదార్థములనేగాని అమ్ముటకు తెచ్చినయెడల విశ్రాంతి దినమునగాని పరిశుద్ధ దినములలోగాని వాటిని కొనకుందు మనియు, ఏడవ సంవత్సరమున విడిచిపెట్టి ఆ సంవత్సర ములో బాకీదారుల బాకీలు వదలివేయుదుమనియు నిర్ణయించుకొంటిమి

- ఇశ్రాయేలీయుల దృష్టిలో ఉచితం: సంఖ్యా: 11: 5 ఐగుప్తులో మేము ఉచితముగా తినిన చేపలును కీరకాయలును దోసకాయలును కూరాకులును ఉల్లిపాయలును తెల్ల గడ్డలును జ్ఞాపకమునకు వచ్చుచున్నవి. ఇప్పుడు మా ప్రాణము సొమ్మసిల్లెను.




400 సంవత్సరాలు ఊడిగం చేసిన ఇశ్రాయేలీయులకు బుద్ధి రాలేదు. వారిని ఫరో రాజు జీతము లేకుండా 5 తరాలు లేక 400 సంవత్సరాలు బానిసత్వం చేయించాడు. బురద త్రొక్కి ఇటుకలు చేయించాడు. వారికి గడ్డి కట్టే వారినే సమకుర్చుకోమన్నాడు. అయితే ఇటుకల లెక్క తగ్గకూడదన్నాడు. చబుకులతో దండించాడు. వారు సొమ్మసిల్లిన కూడా లెక్క చేయలేదు. వారి మూలుగులు దేవుడు విని విడిపించి తీసుకు వస్తుంటే మేమేల ఇగుప్తును విడిచితిమి. అక్కడ ఉచితంగా తినిన చేపలను, కిరకాయలను, దోసకాయలు, కూరకాయలు, ఉల్లిపాయలు, తెల్లగడ్డలు జ్ఞాపకమునకు వచ్చుచున్నవి అన్నారు. జీతం లేకుండా వెట్టి పనికి 400 సంవత్సరాలు పని చేసి ఉచితముగా అని గొప్పగా పొగడుతున్నారు. అందుకే దేవుడు ఆయాసపడిన ప్రతిసారి వారిని శిక్షించాడు. ఉచితంగా దేవుడు ఇస్తాడు కాని మనుష్యులు ఎందుకు ఇస్తారు. దేవుడు ఇచ్చిన గాలి, నీరు, వెన్నెల, సూర్యరశ్మి, ప్రకృతి, చెట్లు, పూలు, పండ్లు అన్ని ఉచితం. కాని మనిషి వాటిని అమ్ముకుంటున్నాడు. మనం ఇశ్రాయేలీయుల వలె మాటలడకుందుము గాక!

**ఉచితం ఇవ్వగలగాలంటే కొన్ని సూచనలు:**

1. అనవసరమైన పబ్లిసిటి మానండి. wall posters, hoardings, pamphlets మానండి. వాటి ఖర్చుకు మీ సంస్థ పాటల పుస్తకాలు, మీరు వ్రాసిన పాటల పుస్తకాలు ఉచితంగా పంచండి.
2. meetingల వద్ద లక్షల రూపాయలు బాడుగ కట్టి stageలు వద్దు. వాటి బదులు ఉచితంగా భోజనం, త్రాగు నీరు ఇవ్వండి.
3. retreatsకు, seminarsకు bannerలు, badgeలు గట్రా మానండి. ఉచితంగా భోజనం పెట్టండి.

ఆలాగు చేయడానికి పరిశుద్ధాత్మ దేవుడు సహాయము చేయును గాక!

ఆమేన్! ఆమేన్! ఆమేన్!


నీ వాక్యము నన్ను బ్రతికించియున్నది. కీర్తనలు 119:50
నీ వాక్యములు వెల్లడిఅగుట తోడనే వెలుగు కలుగును. కీర్తనలు 119:130
వాక్యపు వెలుగు